W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

13-11-2025






## సరస్వతి పుత్రులకు భరోసా

తెలంగాణ ప్రాంతం నుంచి ఎక్కువ మంది సివిల్స్ పరీక్షలలో పాసై రాష్ట్రానికి పేరు తేవాలని తదా రా తర్వాతి కాలంలో రాష్ట్ర అభివృద్ధికి అండగా నిలవాలని భావిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం రెండో ఏడాది మంచి ఫలితాలను సాధించింది. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం ప్రోత్సాహాన్ని అందుకున్న మొత్తం 202 మందిలో 43 మంది మెయిన్స్ పాసై ఫైనల్ ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారు.




## ఎస్పీ ఆకస్మిక తనిఖీ

### అధికారులు సూచనలు

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జూలూరు పాడు పోలీస్ స్టేషన్ ను బుధవారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను నిశితంగా పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచన లు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకో వాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.




# మహా చైతన్యం

## ప్రభుత్వ నిర్లక్ష్యంగా కదిలిన అశ్వారావుపేట

- అశ్వారావుపేట ప్రధాన రహదారి నిర్లక్ష్యంపై మహాపత్రికలో ప్రత్యేక కథనం
- స్పందించి.. ప్రభుత్వయంత్రాంగ తీరు నిరసిస్తూ రోడ్డుపై బైఠాయింపు
- ఏడాదిన్నరగా పూర్తికాని రహదారి పనులపై ఆగ్రహం
- ఆదివారంకల్లా తారు వేయాలి - డీఈఈకి ప్రజల అల్టిమేటం

మార్పు కోసం ప్రజలే పూనుకోవాలి అనే శీర్షికతో ఇటీవల మహా పత్రిక ప్రచురించిన కథనం ఇప్పుడు ప్రజల్లో చైతన్యం రగిలించింది. అశ్వారావుపేట పట్టణంలో నెలల తరబడి పూర్తికాకుండా పడి ఉన్న రహదారి పనులపై ఇప్పటివరకు మౌనంగా ఉన్న ప్రజలు మహా పత్రిక కథనం చూసిన తర్వాత బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఏడాదిన్నర క్రితం ప్రారంభమైన రహదారి పనులు ఎప్పుడు పూర్తవుతాయో ఎవరికి తెలియని పరిస్థితి నెలకొంది. ఎండాకాలంలో దుమ్ము, వర్షాకాలంలో బురదతో ప్రజల జీవితం అల్లకల్లోలమైపోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధులు, విద్యార్థులు, గర్భిణీలు రోడ్డు పరిస్థితుల కారణంగా నిత్యజీవితంలో ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు.

### డీఈఈ హామీ - ప్రజల హెచ్చరిక

నిరసన స్థలానికి చేరుకున్న డీఈఈ ప్రజలతో మాట్లాడారు. ఆదివారం కల్లా తారు వేయించేలా చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు. అయితే ఆ గడువులోపల పనులు పూర్తి చేయకపోతే తీవ్ర ఆందోళన చేపడతామని ప్రజలు స్పష్టం చేశారు. ఈ నిరసనకు యువత, మహిళలు, వ్యాపారవేత్తలు విస్తృతంగా స్పందించారు. రహదారి పనులను పూర్తి చేసే వరకు తమ పోరాటం ఆగదని వారు చెప్పారు.

### మహా పత్రిక ఎఫెక్ట్

మహా పత్రికలో కథనం ప్రచురితమైన వెంటనే ప్రజల్లో చైతన్యం రగలడం మీడియా శక్తిని మరోసారి నిరూపించింది. సమస్యను చూపించడం మాత్రమే కాదు, ప్రజలను చైతన్యపరచడం మహా పత్రిక ధ్యేయమని స్థానికులు పేర్కొన్నారు.

మహా ఎఫెక్ట్

అశ్వారావుపేట, మహా




## మాట నిలబెట్టుకున్న మంత్రి పొంగులేటి

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం కూసుమంచి మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా పలు గ్రామాల్లోని బాధిత కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు.




## ఉగ్ర కుట్రలో వైద్యుడి అరెస్ట్..!

భారత భూభద్రతకు సవాలు విసురుతూ, టెర్రరిజంలో కొత్త కోణాన్ని పరిచయం చేసింది గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ హైదరాబాద్‌కు చెందిన వైద్యుడు, డాక్టర్ అహ్మద్ మొహియుద్దీన్ సయ్యద్ అరెస్టుతో ఉగ్రవాదం, టెలిగ్రాం రాడికలైజేషన్, ప్రాణాంతక బయో-వెపన్ తయారీ మధ్య ఉన్న అత్యంత ప్రమాదకరమైన నెట్‌వర్క్ బట్టబయలైంది.




## మధిర మున్సిపాలిటీ కథనంపై స్పందన

మధిర మున్సిపాలిటీలో భూ వివాదంపై మహాపత్రికలో ప్రచురితమైన కథనం సంచలనమైంది. అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మధిర మునిసిపాలిటీ అంటూ ప్రచురితమైన కథనానికి స్పందించిన జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ స్వయంగా మధిర మున్సిపాలిటీ కార్యాలయాన్ని సందర్శించి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనుమోలు భాస్కరరావుకు చెందిన స్థలానికి చెరుకూరి నాగార్జున్‌కి ఎటువంటి పత్రాలు లేకుండా ఇంటి నెంబర్ కేటాయించడంతో మున్సిపల్ వ్యవస్థలో నిర్లక్ష్యం వెలుగులోకి వచ్చింది.

# మహా చైతన్యం

## ప్రభుత్వ నిర్లక్ష్యంగా కదిలిన అశ్వారావుపేట

- అశ్వారావుపేట ప్రధాన రహదారి నిర్లక్ష్యంపై మహాపత్రికలో ప్రత్యేక కథనం
- స్పందించి.. ప్రభుత్వయంత్రాంగ తీరు నిరసిస్తూ రోడ్డుపై బైఠాయింపు
- ఏడాదిన్నరగా పూర్తికాని రహదారి పనులపై ఆగ్రహం
- ఆదివారంకల్లా తారు వేయాలి - డీఈఈకి ప్రజల అల్టిమేటం





**అశ్వారావుపేట, మహా:** మార్పు కోసం ప్రజలే పూనుకోవాలి అనే శీర్షికతో ఇటీవల మహా పత్రిక ప్రచురించిన కథనం ఇప్పుడు ప్రజల్లో చైతన్యం రగిలించింది. అశ్వారావుపేట పట్టణంలో నెలల తరబడి పూర్తికాకుండా పడి ఉన్న రహదారి పనులపై ఇప్పటివరకు మౌనంగా ఉన్న ప్రజలు మహా పత్రిక కథనం చూసిన తర్వాత బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఏడాదిన్నర క్రితం ప్రారంభమైన రహదారి పనులు ఎప్పుడు పూర్తవుతాయో ఎవరికి తెలియని పరిస్థితి నెలకొంది. ఎండాకాలంలో దుమ్ము, వర్షాకాలంలో బురదతో ప్రజల జీవితం అల్లకల్లోలమైపోయిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధులు, విద్యార్థులు, గర్భిణీలు రోడ్డు పరిస్థితుల కారణంగా నిత్యజీవితంలో ఇబ్బందులు పడుతున్నారని వారు తెలిపారు.

### ప్రజల సహనం ఇప్పుడు సరిహద్దు దాటింది

అశ్వారావుపేట పూర్తికాని ప్రధాన రహదారిపై దుమ్ము మబ్బులు రోజువారీ దృశ్యమైపోయాయి. వ్యాపారులు చెబుతూ.. ప్రతీ వాహనం వెళ్లినప్పుడు దుమ్ము దూసుకొస్తోంది, దుకాణాల ముందు కస్టమర్లు కూడా నిలబడలేరు అని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రివేళల్లో రహదారి సరిగా కనపడక ప్రమాదాలు జరుగుతున్నాయని వారు తెలిపారు. అధికారులు మాత్రం ఒకే సమాధానం చెబుతున్నారు – తప్పకుండా పూర్తి చేస్తాం. కానీ ఆ తప్పకుండా మాట ఏడాదిన్నరగా ప్రజల చెవుల్లోనే మోగిపోతోంది. పనులు మొదలుపెట్టి అర్థాంతరంగా ఆపేయడం, నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రజల సహనం ఇప్పుడు సరిహద్దు దాటింది.


మహా

అడవా? అశ్వరావుపేటా?

- ప్రశ్నించటం మొదలైంది
- సోషల్ మీడియాలో యువకుడి వీడియో వైరల్
- అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల్లో ఆగ్రహం
- రహదారి పనులు నత్తనడకన - ప్రజల జీవన విధానం స్తంభన
- అభివృద్ధి పేరుతో ప్రజలు ఎదుర్కొంటున్న బాధలపై ఆవేదన

### డీఈఈ హామీ - ప్రజల హెచ్చరిక

నిరసన స్థలానికి చేరుకున్న డీఈఈ ప్రజలతో మాట్లాడారు. ఆదివారం కల్లా తారు వేయించేలా చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు. అయితే ఆ గడువులోపల పనులు పూర్తి చేయకపోతే తీవ్ర ఆందోళన చేపడతామని ప్రజలు స్పష్టం చేశారు. ఈ నిరసనకు యువత, మహిళలు, వ్యాపారవేత్తలు విస్తృతంగా స్పందించారు. రహదారి పనులను పూర్తి చేసే వరకు తమ పోరాటం ఆగదని వారు చెప్పారు.

### మహా పత్రిక ప్రభావం

మహా పత్రికలో కథనం ప్రచురితమైన వెంటనే ప్రజల్లో చైతన్యం మేల్కొనడం మీడియా శక్తిని మరోసారి నిరూపించింది. సమస్యను చూపించడం మాత్రమే కాదు, ప్రజలను చైతన్యపరచడం మహా పత్రిక ధ్యేయమని స్థానికులు పేర్కొన్నారు.





## సైనిక్ స్కూల్ ఏర్పాటు అర్హత పరిశీలన

**ఖమ్మం, మహా:** కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు ఖమ్మం జిల్లాలో సైనిక్ స్కూల్ ఏర్పాటుకు అర్హత పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సైనిక్ స్కూల్ అర్హత పరిశీలనలో భాగంగా వెలుగుమట్ల లోని శ్రీ చైతన్య విస్టా పాఠశాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్ షిప్ (పిపిపి) మోడ్ లో 100 సైనిక్ స్కూల్ లు ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఖమ్మం నగరం వెలుగుమట్ల లోని శ్రీ చైతన్య విస్టా పాఠశాల సైనిక్ స్కూల్ క్రింద దరఖాస్తు చేసుకోగా, నేడు క్షేత్ర స్థాయిలో పాఠశాలను పరిశీలించడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అర్హత పరిశీలించి కమిటీ నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట నవోదయ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, కోరుకొండ సైనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్ ఎస్ఎస్ శాస్త్రి, జిల్లా విద్యా శాఖ అధికారి చైతన్య జైని, విద్యా శాఖ ప్లానింగ్ కో ఆర్డినేటర్ సి. హెచ్. రామకృష్ణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి





**జూలూరుపాడు, మహా:** పాఠశాలల్లో పనిచేస్తున్న వంట కార్మికుల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని సిఐటియు భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు కే బ్రహ్మచారి డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోనీ కామ్రేడ్ కంగాల బుచ్చయ్య భవన్ లో పూణెం ఝాన్సీ అధ్యక్షతన జరిగిన సిఐటియు మండల మహాసభ లో ఆయన పాల్గొని మాట్లాడారు. మధ్యాహ్న భోజన వంట కార్మికులు బియ్యం మినహా మిగతా వంట సరుకులన్నీ సొంత పెట్టుబడితో కిరాణా షాపులలో తెచ్చి విద్యార్థులకు భోజనం పెడుతున్నారని అన్నారు. గత నాలుగు నెలలుగా ప్రభుత్వం మధ్యాహ్న భోజనం బిల్లులు ఇవ్వకపోవడంతో వంట కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే వంట కార్మికుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ మహాసభలో సిఐటియు మండల నూతన కన్వీనర్ గా బోడ అభిమిత్రను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు మండల నాయకులు నీలిమ, వెంకటలక్ష్మి, రాజ్యలక్ష్మి, తిరుపతమ్మ, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ మండల కన్వీనర్‌గా వశపంగు వీరన్న




**తిరుమలాయపాలెం,మహా:** మండల కేంద్రంలో బుధవారం గజ్జల వెంకటయ్య భవనం లో జరిగిన సిఐటియు మండల మహా సభల్లో వశపంగు వీరన్న ని సీఐటీయూ మండల కన్వీనర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులారా ఏకం కండి హక్కుల కోసం పోరాడండి అని పిలుపునిచ్చారు. ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందని, ఇది సరియైన పద్ధతి కాదని, ఇదే ధోరణి కార్మికుల పట్ల అవలంబిస్తే భవిష్యత్తులో కార్మికులను కూడగట్టి సమరశీల పోరాటాలకు సిద్ధం చేస్తామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ పెట్టిన కార్మికుల వేతనాలు స్కీము వర్కర్ల వేతనాలు వెంటనే అమలుపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమాళ్ళపల్లి మోహన్ రావు, సిఐటియు జిల్లా నాయకులు ఎస్కే బషీరుద్దీన్ ,సిఐటియు జిల్లా నాయకులు మండల ఇన్చార్జి జిల్లా ఉపేందర్, పద్మ సారిక పాల్గొన్నారు.

## దేవదాసుకు సన్మానం



**సత్తుపల్లి, మహా:** పట్టణ పరిధిలోని జలగం వెంగళరావు సింగరేణి ఉపరితల గని కార్యాలయంలో సంక్షేమ (వెల్ఫేర్ ఆఫీసర్) అధికారిగా విధులు నిర్వర్తించి కొత్తగూడెం సింగరేణి సూపర్ మార్కెట్ కు మేనేజర్ గా పదోన్నతిపై బుధవారం బదిలీ అవుతున్న దేవదాస్ ను సింగరేణి, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి జే.వి.ఆర్ ఓ.సి లో అన్ని విభాగాల ఉద్యోగస్తులను సంఘటితం చేసి సంక్షేమ అధికారిగా ప్రతి ఒక్కరి సమస్యపై స్పందించిన ఏకైక అధికారి దేవదాసు అన్నారు. ఆయన తోటి ఉద్యోగస్తులతో ప్రవర్తించిన తీరు, మంచితనమే దేవదాసు కు ఉన్నత అధికారాన్ని తెచ్చి పెట్టిందని కొనియాడారు. రానున్న రోజుల్లో మరెన్నో పదవులు పొందాలని సెక్యూరిటీ సిబ్బంది ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్ అండ్ పిసి జూనియర్ ఇన్స్పెక్టర్, జమేధర్ లు, సీనియర్ సెక్యూరిటీ గార్డ్స్, ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్వైజర్లు, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ పాల్గొన్నారు.

## పీఓసీ మిషన్‌తోనే ఎరువులను విక్రయించాలి: ఏడీఏ



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలంలోని కూసుమంచి రైతువేదికలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సతీష్ డీలర్ల సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల విక్రయాలను పిఓఎస్ మిషన్ ద్వారా మాత్రమే చేయాలని సూచించారు. యాసంగి ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలని డీలర్లకు సూచించారు. ఎరువులు, పురుగు మందులు మరియు విత్తనాలకు సంబంధించి స్టాక్ రిజిస్టర్ లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, డీలర్లు తప్పనిసరిగా లైసెన్స్ ను ప్రదర్శించాలని స్టాక్ బోర్డ్ ను ధరల పట్టికను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు. ఓ ఫార్మ్ పీసీలు తప్పనిసరిగా లైసెన్స్ లో పొందుపరచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, డీలర్లు పాల్గొన్నారు.

## కృషి వాస్‌తో రైతులకు శిక్షణ



**దమ్మపేట, మహా:** మండల కేంద్రంలోని మల్లారం రైతు వేదిక నందు బుధవారం కృషి వాస్ సంస్థ ద్వారా రైతులకు శిక్షణ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఎ ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వేల్పుల బాబురావు ,పి .రవికుమార్ ,కృషి వికాస్ కోఆర్డినేటర్ విష్ణువర్ధన్ రెడ్డి ,శ్రీకాంత్ , నరసింహారెడ్డి ,రాజశేఖర్ ,మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి అధికారులు రైతులు పాల్గొన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి వేల్పుల బాబురావు మాట్లాడుతూ యాప్ ద్వారా మనం ప్రతి రైతు యొక్క పంట పొలాలని జోగింగ్ చేయడం వలన వెళ్ళినప్పుడు ముందుగా గుర్తించి దానికి నివారణ చర్యలు చేపట్టడానికి వీలుగా ఉంటుందని అదేవిధంగా శ్రీకాంత్ మాట్లాడుతూ కృషి యాప్ ద్వారా రైతులు పెట్టుబడిని తగ్గించి అధునాతనక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతు ముంగిట్లో తీసుకురావడం జరుగుతుందని అన్నారు.అదేవిధంగా ఈ కార్యక్రమం జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా దమ్మపేట మండలాన్ని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.

## అథ్లెటిక్స్ పోటీలకు కూసుమంచి విద్యార్థులు



**కూసుమంచి, మహా:** ఈనెల 11వ తారీకున ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన అండర్-17 ఉమ్మడి జిల్లా అథ్లెటిక్స్ పోటీలలో మహాత్మ జ్యోతిబా పూలె కూసుమంచి గురుకుల విద్యార్థి జి. అశోక్ 10వ తరగతి 800 మీటర్ల పరుగుపందెం లో 2వ స్థానం, బి. జశ్వంత్ 9వ తరగతి 3 కి.మీ పరుగు పందెం లో 2వ స్థానం సాధించి ఈనెల 14న హైదరాబాద్ లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు. క్రీడాకారులను ఉమ్మడి జిల్లా బిసి గురుకులాల ఆర్సిఒ సి.హెచ్ రాంబాబు, పాఠశాల ప్రిన్సిపల్ పేరబోయిన మల్లయ్య,ఏటిపి బి. వెంకటేశ్వర్లు, డిప్యూటీ వార్డెన్ సి.హెచ్ వెంకటనర్సయ్య, పిఈటి బి.నర్సింహా, పాఠశాల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది అభినందించారు.విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# ఎస్పీ ఆకస్మిక తనిఖీ




### రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలి


## పోలీసులకు రోహిత్ రాజు ఐపీఎస్ సూచన



**జూలూరుపాడు, మహా:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జూలూరుపాడు పోలీస్ స్టేషన్ ను బుధవారం ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను నిశితంగా పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలు,సైబర్ నేరాలపై నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలోని ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సూచించారు.పోలీస్ స్టేషన్ లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సీఐ శ్రీ లక్ష్మి,ఎస్సై రవి సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష రూపాయల వితరణ

**దమ్మపేట , మహా:** ఈ నెల 21న తన జన్మదినం సందర్బంగా వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి నిత్య అన్నదాన కార్యక్రమానికి లక్షా నూట పదహారు రూపాయల ఆర్థిక విరాళాన్ని అందించినట్టు గారపాటి సూర్యనారాయణ దంపతులు బుధవారం తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారు స్వామి కోనసీమ జిల్లా లోని ఆత్రేయ పురం మండలం వాడపల్లి లో వెలిసిన వెంకటేశ్వర స్వామి భక్తులకు అన్న ప్రసాదనిమిత్తం అందించడం అదృష్టం గా భావిస్తున్నామని మందలపల్లి మాజీ ఉపసర్పంచ్ గారపాటి సూర్యనారాయణ దంపతులు అనురాద తెలిపారు.





## ఘనంగా రీజినల్ క్రికెట్ పోటీలు

**కొత్తగూడెం రూరల్, మహా:** కొత్తగూడెం ఏరియాలో డబల్యూపిఎస్ అండ్ జిఎ వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రీజినల్ క్రికెట్ పోటీలను రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్ నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ క్రీడాకారులందరూ క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని కొత్తగూడెం ఏరియాకి కంపెనీ లెవెల్, కోల్ ఇండియాలో పాల్గొన్ని అధిక సంఖ్యలో బహుమతులు గెలచి కొత్తగూడెం ఏరియా ప్రతిభ చూపాలని పేర్కొన్నారు. సమిష్టి కృషితో ఏ జట్టు అయితే ఉత్తమ ప్రదర్శన ఇస్తుందో ఆ జట్టు మాత్రమే వారు ఆడిన క్రీడా విజేతగా నిలుస్తారని ఇదే స్ఫూర్తితో మన సింగరేణిలో కూడా కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను సమిష్టి కృషితోనే సాధించగలమని చెప్పారు.

మహా పత్రిక
ANN తెలుగు

# మాట నిలబెట్టుకున్న మంత్రి పొంగులేటి

## జర్పుల సింధుకు రూ. 1.75లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత





**కూసుమంచి, మహా:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం కూసుమంచి మండలంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా పలు గ్రామాల్లోని బాధిత కుటుంబాలను పరామర్శించి సానుభూతి తెలిపారు. ధర్మతండాకు చెందిన జర్పుల సింధు అనారోగ్యంతో బాధపడుతుండగా గతంలో మంత్రి ఇచ్చిన హామీ మేరకు ప్రత్యేక చొరవతో రూ. 1.75 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు స్వయంగా అందజేశారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సహాయం అందించినందుకు ఈ సందర్భంగా వారు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా మంగళితండాకు చెందిన బానోత్ మంగ్యా నాయక్, ధర్మతండాకు చెందిన ధరావత్ రామోజీ నాయక్, చేగొమ్మ గ్రామానికి చెందిన బొలికొండ శ్రీనివాస్ తల్లి, చిర్రా పెద్ద వెంకన్న మరణించడంతో వారి కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. మంగళితండాలో విద్యుత్ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ప్రజల కష్టసుఖాల్లో తాను ఎప్పుడూ అండగా ఉంటానని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ తోడుంటుందని మంత్రి పొంగులేటి భరోసా ఇచ్చారు.

## గుండెపోటుతో ఉద్యోగి మృతి



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండల కేంద్రంలోని పశు ఆసుపత్రిలో ఉద్యోగిగా పనిచేస్తున్న నరేంద్ర గుండెపోటుతో మృతి చెందిన సంఘటన బుధవారం తాళ్ళగడ్డ తండాలో చోటుచేసుకుంది. రాజుపేట బజార్ పంచాయతీ తాళ్ళగడ్డతండాకు చెందిన ఓ రైతు తన పశువు డీలవరీ కోసం పశు వైద్యులకు ఫోన్ చేయగా తక్షణమే స్పందించిన నరేంద్ర ఆ గ్రామానికి వెళ్ళి పశువుకు వైద్యం చేస్తున్నాడు. ఇంతలో గుండెపోటు వచ్చి అక్కడిక్కడే కుప్పకూలి కిందపడిపోయిడు. వెంటనే స్థానికులు ఆసుపత్రికి తరలించేందుకు ప్రయత్నించగా అక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు ఒక్కసారిగా భయపడ్డారు. తక్షణమే మండల పశువైద్యాధికారి నిలకాంత్ కు సమాచారం అందించగా దిగ్భ్రాంతికి గురైయ్యారు. పశు వైద్య సిబ్బందితో అక్కడికి వెళ్ళి వివరాలను సేకరించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**తిరుమలాయపాలెం,మహా:** మండల పరిధిలోని పాతర్లపాడు జల్లేపల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్, ఏపీఎం కలకోట సంపత్ కుమార్ మాట్లాడుతూ రైతులు దళారుల చేతిలో మోసపోవద్దని ప్రభుత్వం కేటాయించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ పవన్ కుమార్, జిపిఓ దీవెన , సీసీ రాములమ్మ , పోట్ల కిరణ్ ,జడల రమేష్ ,ఆర్ వెంకటరెడ్డి , దడిదల వెంకన్న ,దివ్య, శ్రీనివాస్, దడిదల రమేష్ ,అశోక్ ,నరేష్, లింగయ్య ,రవి, గుర్రాల రాముడు, కాడబోయిన శైలజ, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాలతో విజయ శిఖరాలు అధిరోహించాలి



**మణుగూరు, మహా:** సింగరేణి ఉద్యోగ క్రీడాకారులు క్రీడాల్లో పట్టుదలతో ముందుకు సాగి విజయ శిఖరాలు అధిరోహించాలని మణుగూరు ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ డి వెంకట రామారావు అన్నారు. మణుగూరు ఏరియాలోని డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ విభాగం ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి గాను నిర్వహిస్తున్న కంపెనీ స్థాయి ఫుట్‌బాల్ టోర్నమెంట్ బుధవారం పివి కాలనీ భద్రాద్రి స్టేడియంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇంచార్జ్ జిఎం వెంకట రామారావు క్రీడా పతకాన్ని ఆవిష్కరించి టోర్నమెంట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిఎం మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, శారీరక ధృఢత్వాన్ని పెంపొందిస్తాయని, క్రీడల్లో ప్రతిభ చూపే వారు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతారన్నారు. ఆ స్థాయిలో నిలవాలంటే నిరంతర సాధన, పట్టుదల, ఆత్మవిశ్వాసం అవసరమ న్నారు. క్రీడాస్ఫూర్తితో పోటీలో పాల్గొని ఆడితే తప్పక విజయాన్ని సాధించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఏరియా ఇంజినీర్ ఆర్ శ్రీనివాస్, ఎస్ఓ టు జిఎం అండ్ డబ్ల్యూ పిఎస్ అండ్ జిఏ ఉపాధ్యక్షుడు బి శ్రీనివాస చారి, డిజిఎం (పర్సనల్) అండ్ డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ చీఫ్ కోఆర్డినేటర్ ఎస్ రమేశ్, గుర్తింపు సంఘం ఎఐటియుసి నాయకుడు మేకల ఈశ్వర్, ఐఎన్ టియుసి వైస్ ప్రెసిడెంట్ వి కృష్ణం రాజు క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## బిటిపిఎస్ ఉద్యోగుల ఔదార్యం



**మణుగూరు, మహా :** సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా బిటిపిఎస్ ఉద్యోగులు తమ ఔదార్యాన్ని మరోసారి చాటుకున్నారు. మణుగూరు మండలంలోని తిర్లాపురం పంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం బిటిపిఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ భూక్య బిచ్చన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ.. బిటిపిఎస్ హెల్పింగ్ హ్యాండ్స్ టీం గత మూడు సంవత్సరాలుగా పలు సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టి సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు.

## వయో వృద్ధుల వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**కొత్తగూడెం రూరల్, మహా:** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 12వ తేదీ నుండి 19వరకు జరుగుతున్న అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవ వారోత్సవాలలో భాగంగా బుధవారం అడిషనల్ కలెక్టర్ విద్యా చందన (లోకల్ బాడీస్), జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనినా ఆధ్వర్యంలో సంయుక్తంగా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ అన్ని లైన్ డిపార్ట్మెంట్స్, స్వచ్ఛంద సంస్థలు ఈ వారోత్సవాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సైదులు, సీనియర్ సిటిజన్స్ సభ్యులు నాగేశ్వర రావు, సందీప్, బ్రహ్మ కుమారి మహేశ్వరి, సిడిపివోలు పద్మ, లక్ష్మీ ప్రసన్న, కార్యాలయ సిబ్బంది వర ప్రసాద్, నరేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాలలలో సృజనాత్మక శక్తి వెలుగులోకి వస్తుంది



**నేలకొండపల్లి, మహా :** పోటీల వలన బాలలలో దాగి ఉన్న సృజన్మాతక శక్తి వెలుగులోకి వస్తుందని నేలకొండపల్లి మండల విద్యాశాఖాధికారి బీ. చలపతిరావు పేర్కొన్నారు. మండల కేంద్రంలో భక్తరామదాసు సర్వీస్ సోసైటీ వారి ఆధ్వర్యంలో బాలల దినోత్సవం ను పురష్కరించుకుని విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించారు. బాలలు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. పాటలు, నృత్యాలు ఇతరత్రా పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.... విద్యార్థులు బాల్యం నుంచే చదువు తో పాటు, క్రీడలలో రాణించేలా తయారు చేయాలని సూచించారు. చాచా నెహ్రూ యెక్క గొప్ప తనం ను వివరించారు. పాలడుగు పూర్ణచందర్ ప్రసాద్, షేక్ ఖాసింసాహెబ్,చిన్న పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ శాఖలోని పండిట్స్ పిఈటి పోస్టులను అప్గ్రేడ్ చేయాలి

**టేకులపల్లి - మహా:** తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టిపిటిఎఫ్)రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా టేకులపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాలల, విద్యార్థుల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై తీసుకున్న మూడు దశల పోరాట కార్యక్రమంలో భాగంగా మొదటి దశ పోరాట కార్యక్రమంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల గంగారంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సిఆర్టిలు మరియు డైలీ వేజెస్ వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఫ్లెక్సీ, కరపత్రాలు, ప్లకార్డులు చేత పట్టుకొని నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఏ యాజమాన్యంలో కూడా పండిట్, పీఈటి పోస్టులు లేవని,అన్ని యాజమాన్యాలలోని పండిట్స్, పిఈటి పోస్టులను స్కూల్ అసిస్టెంట్లుగా అప్గ్రేడ్ చేసి పదోన్నతులు ఇచ్చారని, కేవలం గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ ఉన్నత పాఠశాలలలో మాత్రమే పండిట్,పిఈటి పోస్టులు కొనసాగుతున్నాయని,వెంటనే వాటిని అప్గ్రేడ్ చేసి వారికి పదోన్నతులు ఇవ్వాలన్నారు.

## సామినేని చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కృష్ణన్



**చింతకాని ,మహా:** సామినేని రామారావు హత్య దారుణమైన ఘటన అని దేశవ్యాప్తంగా రామారావు సమస్ఫూర్ణ సభలో నిర్వహించనున్నట్లు ఆల్ ఇండియా కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు విజ్జు కృష్ణన్ తెలిపారు. ఖమ్మం జిల్లా చింతకాని మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన సిపిఎం రాష్ట్ర సీనియర్ నాయకులు సామినేని రామారావు కుటుంబ సభ్యులను బుధవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా సామినేని రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సామినేని రామారావు భార్య స్వరాజ్యం, కుమారుడు విజయకుమార్ ని పరామర్శించి ఓదార్చారు.సంఘటన జరిగిన తీరును వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్వరాజ్యం తన భర్తను కాంగ్రెస్ గూండాలు రాజకీయంగా ఎదుర్కోలేకనే అత్యంత కిరాతకంగా హత్య చేశారని వివరించారు. హంతకులను వెంటనే అరెస్టు చేసే విధంగా పార్టీ నాయకులు కృషి చేయాలని ఆమె ఆయనను కోరారు.

## తపాలా శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



**నేలకొండపల్లి, మహా:** తపాలా శాఖ అందించే సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పోస్టల్ సూపరిండెంట్ వీ.వీరభద్రస్వామి సూచించారు. మండలం లోని చెరువుమాధారం, నేలకొండపల్లి తపాలా కార్యాలయాలను బుధవారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. చెరువుమాధారంలో తపాలా శాఖ కు కేటాయించిన స్థలం ను పరిశీలించారు. స్థలం ను మ్యూటేషన్ చేసే పనుల పక్రియను వేగవంతం గా చేపట్టాలని ఆదేశించారు. పలు రికార్డులను తనీఖీ చేశారు. వినియోగదారులతో మాట్లాడారు...తపాలా సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు... ఖమ్మం ఉమ్మడి జిల్లాలో తపాలా శాఖ కు సంబంధించిన స్థలాలను మ్యూటేషన్ చేయించేందుకు చర్యలు 'తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో సుజాతనగర్, దుమ్ముగూడెం చెరువుమాదారం గ్రామాలలో శాఖ కు సంబంధించిన స్థలాలు ఉన్నట్లు తెలిపారు. వీటిని ముందుగా తపాలా శాఖ పరిధిలోకి తీసుకున్న తరువాత శాఖ భవనాలు నిర్మించే ప్రక్రియ ను ప్రారంభిస్తామని పేర్కొన్నారు. తపాలా శాఖ అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## వలస గిరిజన గ్రామాల్లో ఆరోగ్య శిబిరం..



**మణుగూరు, మహా :** జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఆదేశాల మేరకు మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వలస ఆదివాసి గిరిజన గ్రామాలైన బుడుగుల, ఖమ్మం తోగు, బుగ్గ గ్రామాలలో బుధవారం సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు నిర్వహించారు. చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు, అనంతరం ఆరోగ్య శిబిరం నిర్వహించి గ్రామస్తులకు రక్త పరీక్షలు చేసి అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గ్రామస్తులకు సికిల్ సెల్ వ్యాధి నిరోధక చర్యలపై అవగాహన కల్పించారు. సమయానికి పరీక్షలు చేయించుకోవడం, శుభ్రత పాటించడం, సమతుల ఆహారం తీసుకోవడం వంటి సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో వైద్యులు నిశాంత్ రావు, సిబ్బంది ఉమాదేవి, వీరస్వామి, అనసూర్య, రాంప్రసాద్, సుజాత, కృష్ణ, కౌసల్య, మహిళా ఆరోగ్య కార్యకర్తలు ప్రియభారతి, శ్రావణి పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల సర్వే జరపాలి: ఎంపీడీవో సంకీర్త్

**పినపాక,మహా:** ఇందిరమ్మ ఇంటి సర్వే అనేది తెలంగాణ ప్రభుత్వం ద్వారా నిరాశ్రయులైన సొంత ఇల్లు లేని పేదల కోసం చేపట్టిన ఒక కార్యక్రమం అని పినపాక ఎంపీడీవో సంకీర్త్ అన్నారు. బుధవారం పినపాక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సెక్రటరీలు, ఉపాధి హామీ సిబ్బందితో ప్రత్యేకంగా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పథకం లబ్ధిదారులను ఎంపిక చేయడానికి ప్రభుత్వం ఒక ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా ఈ సర్వేను నిర్వహిస్తోందన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగా ఈ సర్వే జరుగుతుందన్నారు. సెక్రటరీలకు మొబైల్ యాప్ ద్వారా వచ్చిన పూర్తి సర్వేను పూర్తి చేయాలని కోరారు. వారం రోజుల్లో గా ఈ సర్వేను పూర్తి చేసి పూర్తి నివేదిక అందజేయాలని కోరారు. మొబైల్ యాప్‌ను ఉపయోగించి క్షేత్రస్థాయిలో సర్వే జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఏపిఓ వీరభద్రస్వామి, హౌసింగ్ ఏఈ గుమ్మడి వినీత, గ్రామపంచాయతీ సెక్రటరీలు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సమీక్ష

## పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య





**టేకులపల్లి మహా:** టేకులపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణంలో లబ్ధిదారునికి అవగాహన కల్పించాలని అధికారులు అధికారులతో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలంలోని స్పెషల్ ఆఫీసర్స్, పంచాయతీ కార్యదర్శులను, సంబంధిత అధికారులను ఒక్కొక్కరిగా ఇందిరమ్మ ఇళు ళ్ళ పై ఆరా తీసిన ఎమ్మెల్యే ఇండ్ల నిర్మాణ దశలు,లబ్దిదారులకు బిల్లుల చెల్లింపులు, సాంకేతిక సమస్యలు వంటి పలు అంశాలపై చర్చ. లబ్దిదారులకు చేరువలో ఉండి బిల్లుల చెల్లింపుపై ఆధార్ అప్డేట్ లేకపోవటం వంటి పలు సమస్యలను లబ్దిదారులకు వివరించి వాటిని పరిష్కరించే విధంగా చూడాలి. నిర్మాణ దశలు చేపట్టని ఇండ్లు త్వరగా ప్రారంభం అయ్యేలాగా అధికారులు చర్యలు చేపట్టాలి. పేదవాని సొంతింటి కల నెరవేరుస్తున్న ఏకైక ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం...రానున్న కొన్ని రోజుల్లో మరో 293 ఇండ్ల పట్టాలను త్వరలో లబ్దిదారులకు అందజేత. నూతన సంవత్సరంలో రెండో విడత ఇందిరమ్మ ఇళ్ళు.అర్హులైన ప్రతీ పేదవానికి విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేసే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుంది, అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు ఈ సంవత్సరం అకాల వర్షాలతో రైతుల యొక్క సమస్యలను దృష్టిలో ఉంచుకొని వారికీ నష్టం జరగకూడదు అనే ఉద్దేశంతో యుద్ధ ప్రాతిపధికన మొక్కజొన్న, వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మొక్క జొన్న క్వింటాకు 2400/- రూ, వరి క్వింటాకు 2389 రూ "మద్దతు ధర నిర్ణయించి ప్రభుత్వం కొనుకోలు చేస్తుంది. అనంతరం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో మంజూరు అయిన నూతన ప్రహరీ గోడకు శంకుస్థాపన చేసిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మల్లీశ్వరి ఎమ్మార్వో వీరభద్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరం సురేందర్, పిఏసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై రాజేందర్, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్, మండల అధ్యక్షులు దేవా నాయక్ ఎంపీఓ గణేష్ గాంధీ ఏవో అన్నపూర్ణ మండలంలోని అధికారులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

## మహిళ హక్కుల రక్షణకు చిత్తశుద్ధి లేదు



**కారేపల్లి, మహా :** మహిళల హక్కులు, రిజర్వేషన్ల పై వామపక్షాలు మినహా పాలక ప్రతిపక్షాలకు చిత్తశుద్ధి లేదని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ, మండల కార్యదర్శి కొండెబోయిన ఉమావతిలు విమర్శించారు. ఈనెల 25 నుండి 28వ తేది వరకు హైదరాబాద్‌లో జరుగు ఐద్వా జాతీయ మహాసభల జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం కారేపల్లి మండలంలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా మాణిక్యారంలో మాజీ సర్పంచ్ కరపటి సీతమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఐద్వానాయకురాళ్లు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ అధికారం చేపట్టిన తర్వాత మహిళలపై అణచివేత ధ్రోరణి పెరిగిందన్నారు. దాడులకు పాల్పడిన దుండగులకు పాలకులే రక్షణ కల్పిస్తున్నారన్నారు. చట్ట సభలలో మహిళలకు రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. మహిళల అశ్లీల చిత్రీకరణ నిరోధం, మహిళ భద్రతకు కఠినమైన చట్టాలు తేవాలన్నారు. సామాజిక వ్యవస్థలో మార్పు రావాలని దానికి మహిళలు చ్శైతన్యవంతులుగా పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాయం వరలక్ష్మి, కరపటి శాంతమ్మ, చల్ల మల్లమ్మ, ఈసాల కళావతి, స్వరూప జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌కు జీవితాలు పాడు చేసుకోవద్దు

**కారేపల్లి, మహా :** యువత డ్రగ్స్‌కు ఆకర్షితుల్కె జీవితాలను ఆగం చేసుకోవద్దని కారేపల్లి ప్రభుత్వ జూనియర్‌కళాశాల ప్రిన్సిపాల్ నోముల విజయకుమారి సూచించారు. బుధవారం కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరోపై విద్యార్థులకు అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈసదస్సులో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ డ్రగ్స్ మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పాడు చేస్తాయన్నారు. విద్యార్థులు సమాజ మార్పుకు కారకులు కావాలి తప్ప బాధితులుగా మారవద్దన్నారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈసందర్భంగా వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు సుధారాణి, శేషప్రసాద్, శ్రీనివాస్, అధ్యాపకులు పాల్గొన్నారు.



# బస్టాండ్‌లో గుంతలు..
# పూడ్చేది ఎవరు..?

- అపరిశుభ్రంగా పరిసర ప్రాంతాలు
- గుంతల వల్ల మరమ్మత్తులకు గురవుతున్న బస్సులు
- గుంతల సమస్య అధికారుల దృష్టికి వెళ్లిన స్పందన శూన్యం
- సమస్యతో దీర్ఘకాలికంగా సతమతం కావాల్సిందేనా...?





**భద్రాద్రి బ్యూరో, మహా:** ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించాల్సిన ఆర్టీసీ యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లుగా కనిపిస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగూడెం డిపో చెందిన బస్సులు ఇతర ప్రాంతాల నుండి వచ్చే బస్సులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన అధికారులకు పట్టనట్లుగా ఉందని ప్రజలు అసహనం వెళ్లబుచ్చుతున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కొత్తగూడెం బస్టాండ్ లో వరదనీరు పేరుకుపోయి ఆ ప్రాంతంలో పెద్దపెద్ద గుంటలు ఏర్పడ్డాయి. గుంటల వల్ల ఇటు ప్రయాణికులకు అటు బస్సులకు తిప్పలు తప్పడం లేదు. వర్షాలు తగ్గి రోజులు గడుస్తున్నప్పటికీ గుంతలను పూడ్చే విషయంలో ఆర్టీసీ యాజమాన్యం పట్టించుకోకపోవడం విచారకరమని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ బస్టాండ్ ముఖద్వారం ముందు వెనుక భాగంలో కూడా గుంతలు ఏర్పడ్డాయి. గుంతల వల్ల బస్సుల టైర్లు దెబ్బ తినడంతో పాటు ఇంజన్లు కూడా దెబ్బతినే అవకాశం ఉన్నది. అయినప్పటికీ పట్టించుకునే నాథుడు కరువయ్యాడు. ఇదిలా ఉంటే ఆర్టీసీ పరిసర ప్రాంతాలు సైతం అపరిశుభ్రంగా కనిపిస్తున్నాయి. వస్తున్న దుర్వాసనతో ప్రయాణికులు బేజారవుతున్నారు. ఇటీవల కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కొత్తగూడెం బస్టాండ్ ను సందర్శించగా అనేక సమస్యలు ఆయన దృష్టికి వచ్చాయి. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని, ఆవరణలో ఏర్పడిన గుంతలకు మరమ్మత్తులు చేయాలని అధికారులకు సూచించినప్పటికీ నేటి వరకు ఎలాంటి స్పందన లేకపోవడం విచారకరమని ప్రజలు మండిపడుతున్నారు. కనీసం ఆర్టిసి చైర్మన్ ఏవండీ ఎండి అయినా స్పందించి కొత్తగూడెం బస్టాండ్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని పలువురు వేడుకుంటున్నారు.

## విద్యార్థులు సేవా కార్యక్రమలలో ముందుండాలి

**ఖమ్మం సిటీ, మహా:** విద్యార్థులు చదువుతోపాటు సమాజ సేవా కార్యక్రమాల్లో ముందుండాలని అన్నం పౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మంలోని పంపింగ్ వెల్ రోడ్ లోని అభినవ్ హై స్కూల్ స్కూల్లో జరిగిన ఆహార ధాన్యాలు వితరణ కార్యక్రమం సందర్భంగా జరిగిన విద్యార్థులో మాట్లాడారు. కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఖమ్మం నగరంలో అభినవ్ స్కూల్ కు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందని, విద్యతోపాటు సమాజ సేవ పట్ల విద్యార్థులను చైతన్యం చేసే విధంగా వీరి బోధన సాగుతుందన్నారు.గతంలో ఈ స్కూల్ విద్యార్థులు పలుమార్లు అన్నం ఫౌండేషన్ కు విరాళాలు అందించడం ఎప్పటికీ మరువలేనన్నారు. చిన్న వయసులోనే సేవా కార్యక్రమాల పట్ల వారి దృష్టి మళ్లించడంలో, ఆ దిశగా విద్యార్థులను చైతన్యం చేయడంలో పాఠశాల యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ఇదే సేవా



దృక్పథాన్ని విద్యార్థులు భవిష్యత్తులోనూ కొనసాగించాలని సూచించారు. దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే తీర్చిదిద్ద పడుతుందని, ఆ విధంగా విద్యార్థులను, మెరుగైన సమాజాన్ని నిర్మించడంలో ఈ పాఠశాల యాజమాన్యం చేస్తున్న కృషి అందరికీ ఆదర్శం అన్నారు. అభినవ్ స్కూల్ యాజమాన్యం పారుపల్లి రమణ, కరస్పాండెంట్ అరుణ కుమారి మాట్లాడుతూ తమ పాఠశాలలో విలువలతో కూడిన విద్యను అందించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పాఠశాల ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపు, విపత్తుల సమయంలో నిరాశ్రయులకు అండగా నిలిచేందుకు విరాళాల సేకరణ, అభాగ్యులను ఆదుకునేందుకు సేవా కార్యక్రమాలు ఇలా ప్రతి కార్యక్రమంలో తమ పాఠశాల విద్యార్థులు ముందు వరుసలో ఉంటారని అన్నారు. ఇదే ఒరవడిని భవిష్యత్తులను కొనసాగిస్తామని తెలిపారు. ఒకవైపు చదువులో ఉత్తమ ఫలితాలు సాధించడంలోనూ తమ విద్యార్థులు అగ్ర స్థానంలో ఉన్నారని వివరించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ కూతురు.కృష్ణమూర్తి విద్యార్థుల ముందు తన మిమిక్రీతో అలరించారు. విరివిగా పెద్ద సంఖ్యలో ఆహార ధాన్యాలు, సరుకులు సహకారం ఇచ్చన స్కూల్ విద్యార్థుల తల్లిదండ్రులకు అభినవ్ హై స్కూల్ కరస్పాండెంట్ పారుపల్లి అరుణ కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువత చేతిలో దేశ ప్రగతి

**కారేపల్లి, మహా:** దేశ ప్రగతి యువశక్తి చేతిలో ఉందని దానిని పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎస్‌కె.నాగులుపాష అన్నారు. డీవైఎఫ్ఐ 46వ అవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం కారేపల్లి సినిమా హాల్ సెంటర్‌లో



నూతనంగా నిర్మించిన డీవైఎఫ్ఐ జెండా దిమ్మెను డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ఆదెర్ల వినయ్‌కుమార్ అవిష్కరించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు నాగులుపాషా మాట్లాడుతూ డివైఎఫ్ఐయువత విద్యా, ఉపాధి కోసం చేగువేరా, భగత్ సింగ్ స్పూర్తితో పనిచేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు , రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి లక్ష ఉద్యోగాల పేరుతో అధికారంలోకి వచ్చి యువతను మోసం చేస్తున్నాయని విమర్శించారు. ఉన్నత చదువు చదివినా ఉద్యోగాలు లేక యువత తమ స్థాయికి తగిన ఉద్యోగం దొరకక సంఘవిద్రోహ శక్తులుగామారుతున్నారని, మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలపై డీవైఎఫ్ఐ పోరాడుతుందని, యువత అందుకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్తెనపల్లి నరేష్, జిల్లా నాయకులు కొర్లపాటి రాజేష్, మిట్టగనుపుల సాంబ, గజ్జల సంపత్, ఆదేర్ల నాగరాజు,ఎస్‌కె.సలీం, వాడపల్లి ఉపేందర్, కాకాటి పఅద్వి, కాకాటి సాయి, హరి నాయక్, అహ్మద్ పాష, శ్రీధర్, ఎస్ నరేష్, రావుల వెంకటేష్, తుమ్మల నాగేశ్వరరావు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య మోడల్ స్కూల్‌లో వైద్య శిబిరం

**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలం బద్దు తండ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ లో వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ నేతృత్వంలోని వైద్య బృందం వైద్య శిబిరం నిర్వహించి 58 మంది బాల బాలికలను పరీక్షించి అవసరమైన



వారికి తగిన చికిత్సను అందించారు బాలికల్లో రక్తహీనతను గుర్తించడానికి రక్త పరీక్షలు నిర్వహించి రక్తహీనతతో బాధపడుతున్న వారికి తగు సూచనలు సలహాలు ఇవ్వడంతో పాటు మందులు పంపిణీ చేయడం జరిగింది సమాజంలో పురుషులతో పోల్చుకుంటే స్త్రీలకే బరువు బాధ్యతలు ఎక్కువ కాబట్టి దేశం బాగుండాలంటే అది స్త్రీ ఆరోగ్యంతో ముడిపడి ఉందని కాబట్టి బాలికలందరూ ఆరోగ్యం పై అవగాహన పెంచుకొని చక్కటి పోషకాహారం తీసుకోవాలని సూచించారు పిల్లలందరికీ వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జ్యోతి, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ధరణి, నాగు బండి వెంకటేశ్వర్లు స్వప్న, స్టాఫ్ నర్స్ భవాని, విజయ కవిత తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవల్లో ముందున్న నవ లిమిటెడ్

**కొత్తగూడెం రూరల్, మహా:** పాల్వంచ నవభారత్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ సామాజిక కార్యక్రమాలలో భాగంగా శేఖర్ బంజర నందు పట్టణ ఆరోగ్య కేంద్రం వద్ద సబ్మెర్సిబుల్ మోటర్ తో ఏర్పాటు చేసిన సురక్షిత మంచినీటి కేంద్రాన్ని జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ తుకారాం రాథోడ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్



కృష్ణకుమారి మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా నీటి సదుపాయాలు లేక వైద్య కేంద్రంకు విచ్చేసినటువంటి రోగులు అనేక ఇబ్బందులు పడ్డారని తెలిపారు. ఈ విషయాన్ని "నవ లిమిటెడ్ యాజమాన్యం" దృష్టికి తీసుకొని వెళ్లగా సత్వరమే సురక్షిత మంచినీటి కేంద్రాన్ని ఏర్పాటు చేశారని అలాగే ఈ సురక్షిత మంచినీటితో రోగాలు చాలా వరకు నివారణ అవుతాయాని పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ తుకారాం రాథోడ్ మాట్లాడుతూ ఇప్పటిదాక పనిచేసిన వేరే జిల్లాలలో ఏ కార్పొరేట్ సంస్థ ప్రభుత్వ వైద్య కేంద్రంకు ఇలాంటి మంచి కార్యక్రమాలు చేయడం చూడలేదని "నవ" గ్రూప్ కృషిని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమనికి నవ లిమిటెడ్ ప్రతినిధి డిజియం (హెచ్ఆర్) శ్రీనివాస రెడ్డి, శేఖర బంజర గ్రామ పెద్ద బాలు నాయక్, కిషోర్, గాంధీనగర్ గ్రామ పెద్దలు రాము, లాలు, శంకర్, కిషన్, సి యస్ ఆర్ సిబ్బంది రాజేష్, వెంకన్న, బాలు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాల్య వివాహ రహిత ఖమ్మం మన అందరి లక్ష్యం కావాలి

**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్ )సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనకై వందరోజుల ప్రచార ఉద్యమ గోడ పత్రికను ఆయన తన చాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలు లేని తెలంగాణ లక్ష్యం లో భాగంగా ఖమ్మం జిల్లాను బాల్య వివాహ రహిత మొట్టమొదటి జిల్లా గా తెలంగాణలో కీర్తికెక్కేలా అధికారులు స్వచ్ఛంద సంస్థలు జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఆడపిల్లల సర్వతో ముఖాభివృద్ధికి బాల్య వివాహాలు అడ్డుగోడలు కాకూడదని వారిని పుట్టనిద్దాం చదవనిద్దాం ఎదగనిద్దాం అని తెలిపారు. ఎవరైనా బాల్యవివాహాలను చేయడానికి ప్రయత్నించిన సహకరించిన చట్ట ప్రకారం శిక్ష అర్హులవుతారని హెచ్చరించారు. బాలల యొక్క సమస్యలను 24 గంటలు పని చేసే చైల్డ్ లైన్ 1098 కి ఫోన్ చేసి తెలపాలని కోరారు. ఈ కార్యక్రమం నందు జిల్లా బాలల సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, ఎయిడ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ వి రాజేష్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ చందు నాయక్ ఉమెన్ హబ్ బాధ్యులు సమీన్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ బలం నాయకులు, కార్యకర్తలే

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు, మహా:** మండల స్థాయి నాయకులు, కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం ప్రజాభవన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమితి సింగారం గ్రామపంచాయితీ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని పార్టీ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ.. మండల నాయకులు, కార్యకర్తల కృషి వల్లే పినపాక నియోజకవర్గంలో, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగిరిందన్నారు. గత ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా, ఎన్ని కేసులు వేసినా కార్యకర్తలు వెనకడుగు వేయలేదని, ధైర్యం, ఆత్మవిశ్వాసంతో ముందుకు కదిలి పార్టీని గెలిపించారన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా తాను అండగా ఉంటానన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని పేర్కొన్నారు. నేను విద్యార్థి దశ నుంచి ఇక్కడే ఉండి ప్రజల మధ్య పనిచేస్తూ ఈ స్థాయికి వచ్చానన్నారు. ఎటువంటి సమస్య ఉన్న నేరుగా నా దగ్గరకు వచ్చి చెప్పాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా నాయకులు, కార్యకర్తలు అందరూ ఒకే కుటుంబంగా కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు. అసెంబ్లీ, పార్లమెంట్, ఎంఎల్సీ ఎన్నికల్లో నాయకులుగా, కార్యకర్తలుగా మీ పాత్ర ఎంతో ఉందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు కష్టపడ్డ నాయకులు, కార్యకర్తలకు గుర్తింపు తెస్తాయన్నారు. వార్డు మెంబర్లుగా, సర్పంచులుగా, ఎంపీటీసీగా, జడ్పిటీసీగా పోటీచేసే మీ అందరి కోసం నేను పని చేస్తానన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పీరీనాకి నవీన్, శివ సైదులు, కూచిపూడి బాబు, రహీం పాషా, పాతూరు వెంకన్న, కాటబోయిన నాగేశ్వరరావు, బీరం సుధాకర్ రెడ్డి, మహిళా నాయకులు సౌజన్య తదితరులు పాల్గొన్నారు

# ఉగ్ర కుట్రలో వైద్యుడి అరెస్ట్



డాక్టర్ సోదరుడు ఓమర్ షాలుకి

**ఖమ్మం బ్యూరో, మహా:** వెలుగులోకి బయో-టెర్రర్ నెట్‌వర్క్ భారత భూభద్రతకు సవాలు విసురుతూ, టెర్రరిజంలో కొత్త కోణాన్ని పరిచయం చేసింది గుజరాత్ యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ హైదరాబాద్‌కు చెందిన వైద్యుడు, డాక్టర్ అహ్మద్ మొహియుద్దీన్ సయ్యద్ అరెస్టుతో ఉగ్రవాదం, టెలిగ్రాం రాడికలైజేషన్, ప్రాణాంతక బయో-వెపన్ తయారీ మధ్య ఉన్న అత్యంత ప్రమాదకరమైన నెట్‌వర్క్ బట్టబయలైంది. రిసిన్ అనే అత్యంత విషపూరిత పదార్థంతో సామూహిక దాడులకు యత్నించడం, పాకిస్తాన్-అఫ్ఘానిస్తాన్ కేంద్రంగా పనిచేసే ఇస్లామిక్ స్టేట్ .. ఖొరాసన్ ప్రావిన్స్ , అల్-ఖైదా ఇండియన్ సబ్‌కాంటినెంట్ సంస్థలతో లింకులు ఈ కేసును దేశవ్యాప్తంగా అత్యంత సంచలనాత్మకంగా మార్చాయి. మరోవైపు, ఖమ్మం మూలాలున్న డాక్టర్ కుటుంబం తమ వ్యక్తి "నిరపరాధి" అని, కావాలని కుట్రలో ఇరికించారని కన్నీటి విన్నపం చేస్తోంది.

### కుట్ర వెనుక ల్యాబ్, రాడికలైజేషన్ హైదరాబాద్‌లో సోదాలు

డా. అహ్మద్ మొహియుద్దీన్ చైనాలో మెడిసిన్ పూర్తి చేసి, హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో వైద్య సేవలు అందిస్తూ, ఒక షవర్మా ఔట్‌లెట్‌ను నడుపుతున్నాడు. అయితే, గుజరాత్ ఏటీఎస్ జరిపిన దర్యాప్తులో ఇతని జీవితంలోని మరో చీకటి కోణం బయటపడింది. రాజేంద్రనగర్‌లోని ఇతని నివాసాన్ని సీజ్ చేసిన ఏటీఎస్ అధికారులు డిజిటల్ పరికరాలు, ల్యాప్‌టాప్‌లు, ల్యాబ్ సామగ్రి మరియు కీలక పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ డిజిటల్ సాక్ష్యాలలో టెలిగ్రాం యాప్ ద్వారా ఐ ఎస్ కె పి నాయకుడు అబు ఖదీజాతో ఇతను సంప్రదింపులు జరిపినట్లు తేలింది. ఇవి భారతదేశంలోని నగరాలపై దాడులకు సంబంధించిన ఉగ్ర కుట్రలో కీలక ఆధారాలుగా మారాయి.

### మాస్ కిల్లర్ బయో-వెపన్ కుట్ర

ఈ కేసులో అత్యంత ఆందోళన కలిగించే విషయం రిసిన్ విషం తయారీకి ప్రయత్నం చేయడం. ఆముదం గింజల నుంచి తయారయ్యే ఈ రిసిన్ అమెరికన్ సి డి సి ద్వారా 'కేటగిరీ బయో-ఏజెంట్‌గా వర్గీకరించబడింది. దీనికి యాంటిడోట్ లేకపోవడం వల్ల ఇది 'సామూహిక హత్యా ఆయుధం గా పరిగణించబడుతుంది. ఏ టి ఎస్ వెల్లడించిన ప్రకారం, మొహియుద్దీన్ తన ఇంట్లోనే చిన్నపాటి ల్యాబొరేటరీ ఏర్పాటు చేసి రిసిన్ తయారీకి ప్రయత్నించాడు. హైదరాబాద్‌లోని కొన్ని దేవాలయాలు మరియు పబ్లిక్ వాటర్ సిస్టమ్స్‌లో ఈ విషాన్ని కలిపి సామూహిక దాడులు చేయాలని నిందితులు కుట్ర పన్నినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది భారత భద్రతా వ్యవస్థలకు బయో-టెర్రరిజం రూపంలో కొత్త సవాలుగా నిలిచింది.

### గుజరాత్ అడలజ్‌లో వల పన్ని పట్టివేత

దాడుల కుట్ర నేపథ్యంలో డాక్టర్ అహ్మద్ మొహియుద్దీన్ గుజరాత్‌కు పారిపోయే ప్రయత్నం చేస్తుండగా, నవంబర్ 9 గుజరాత్‌లోని అడలజ్ టోల్‌ప్లాజా వద్ద ఏటీఎస్ బృందం ఇతడిని ఏపీ రిజిస్ట్రేషన్ కారులో అదుపులోకి తీసుకుంది. ఇతని బ్యాగ్‌లో ఆయుధాలు, మ్యాప్‌లు, ల్యాప్‌టాప్‌లను స్వాధీనం చేసుకున్నారు. అదే రోజు ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అజాద్ సులైమాన్ షేక్ మరియు మొహమ్మద్ సుహైల్ మొహమ్మద్ సలీమ్ ఖాన్‌లను కూడా అరెస్ట్ చేశారు. ఈ ముగ్గురూ కలిసి ఢిల్లీ, లఖ్‌నౌ, అహ్మదాబాద్ వంటి ప్రధాన నగరాల్లోని జనసమ్మర్ద ప్రదేశాలు, ఆరెస్సెస్ కార్యాలయాలు, ర్యాలీలపై దాడులకు ప్లాన్ చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

### టెలిగ్రాం నెట్వర్క్..సైబర్ రాడికలైజేషన్

డాక్టర్ అహ్మద్ టెలిగ్రాం యాప్‌లో ఉగ్ర సాహిత్యం షేర్ చేస్తూ, యువతను రాడికలైజ్ చేయడంలో , కొత్త సభ్యులను ఈ మాడ్యూల్‌లోకి చేర్చుకోవడంలో కీలక పాత్ర పోషించినట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. గూగుల్ లొకేషన్ ఆఫ్ చేయడం, సీక్రెట్ చానెల్ కమ్యూనికేషన్లు ఉపయోగించడం వంటి అత్యాధునిక డిజిటల్ పద్ధతులను వారు ఉపయోగించినట్లు ఏటీఎస్ అధికారులు వెల్లడించారు. ఇది సైబర్ టెర్రరిజం, మత రాడికలైజేషన్ కలయికతో ఏర్పడిన ప్రమాదకరమైన నెట్‌వర్క్‌గా తేలింది.

### ఖమ్మం మూలాలు.. కుటుంబ సభ్యుల వేదన

ఖమ్మం జిల్లా మూలాలున్న ఈ వైద్యుడి కుటుంబం ప్రస్తుతం హైదరాబాద్‌లోని టోలిచౌకి ప్రాంతంలో నివసిస్తోంది. డాక్టర్ సోదరుడు ఒమర్ ఫారూఖీ మీడియాతో మాట్లాడుతూ, "మా అన్న నిరపరాధి. ఎవరో కావాలనే కుట్రలో ఇరికించారు. అతను సమాజ సేవ చేసిన వైద్యుడు. దేశద్రోహం అతని జీవితంలో చోటు చేసుకోలేదు," అని కన్నీళ్లతో మొర పెట్టుకున్నారు. ఈ కేసు తీవ్రత దృష్ట్యా, కుటుంబ సభ్యులు మీడియాతో మాట్లాడవద్దని ఏటీఎస్ అధికారులు హెచ్చరించినట్లు ఆయన తెలిపారు. ఫారూఖీ కుటుంబం మూలం ఖమ్మం. వారి తండ్రి దివంగత డాక్టర్ అబ్దుల్ ఖాదర్ జిలానీ, తల్లి అస్ర తఫజ్జుల్. వీరు మొత్తం ఆరుగురు సంతానం. ఈ కుటుంబం గత 20 సంవత్సరాలుగా హైదరాబాద్‌లో నివసిస్తోంది. మొదట్లో మెహిదీపట్నం, టోలిచౌకి ప్రాంతాలలో ఉండి, ప్రస్తుతం రాజేంద్రనగర్ సర్కిల్‌లోని ఉప్పర్‌పల్లి ఫోర్ట్‌వ్యూ కాలనీలోని అసద్ మంజిల్' లో గత నాలుగు సంవత్సరాలుగా నివాసముంటున్నారు. కుటుంబంలోని పెద్ద కుమారుడైన డాక్టర్ సయ్యద్ అహ్మద్ మొహియుద్దీన్ గురించి ఫారూఖీ మరింత వివరించారు. డాక్టర్ మొహియుద్దీన్ 2007 నుంచి 2013 వరకు చైనాలో మెడిసిన్ అభ్యసించారు. అనంతరం, పలు ఆసుపత్రుల్లో ఉద్యోగం చేశారు. ముఖ్యంగా, కోవిడ్-19 మహమ్మారి సమయంలో ఎంతో మందికి చికిత్స అందించారు. ఎవరైనా కష్టాల్లో ఉంటే తట్టుకోలేని దయగల మనస్తత్వం ఆయనదని తెలిపారు. ఆయనకు 2021లో వివాహమై, ఆ తర్వాత విడాకులు తీసుకున్నారు. విడాకుల అనంతరం, డాక్టర్ మొహియుద్దీన్ అమెరికా వెళ్లి కొంతకాలం ఉద్యోగం చేసినట్లు ఫారూఖీ పేర్కొన్నారు.

# మధిర మున్సిపాలిటీ కథనంపై స్పందన

## ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ శ్రీజ

## అధికారులపై ప్రశ్నల వర్షం

**మధిర, మహా:** మధిర మున్సిపాలిటీలో భూ వివాదంపై మహాపత్రికలో ప్రచురితమైన కథనం సంచలనమైంది. అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మధిర మునిసిపాలిటీ అంటూ ప్రచురితమైన కథనానికి స్పందించిన జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ స్వయంగా మధిర మున్సిపాలిటీ కార్యాలయాన్ని సందర్శించి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనుమోలు భాస్కరరావుకు చెందిన స్థలానికి చెరుకూరి నాగార్జున్‌కి ఎటువంటి పత్రాలు లేకుండా ఇంటి నెంబర్ కేటాయించడంతో మున్సిపల్ వ్యవస్థలో నిర్లక్ష్యం వెలుగులోకి వచ్చింది. దీనిపై మహా పత్రికలో కథనం ప్రచురితం కాగా, జిల్లాలో సంచలనమైంది.



### భూమి వివాదం హైకోర్టు దాకా

మధిర పట్టణంలోని ఒక ఖాళీ స్థలం యజమాని అనుమోలు భాస్కరరావు. ఆయన ఆ స్థలంలో నివాస గృహం నిర్మించేందుకు మున్సిపాలిటీకి పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే, అదే స్థలాన్ని చెరుకూరి నాగార్జున్ తనదని చెబుతూ, ఎటువంటి పత్రాలు లేకపోయినా, మున్సిపల్ సిబ్బంది అతనికి ఇంటి నెంబర్ కేటాయించారు. ఈ పరిణామంపై అసంతృప్తితో అనుమోలు భాస్కరరావు కోర్టు శరణు తీసుకోగా, చెరుకూరి నాగార్జున్ కూడా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బుధవారం మధిర మున్సిపాలిటీ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పత్రాలు లేకుండా ఇంటి నెంబర్ ఎలా కేటాయించారనే అంశంపై మున్సిపల్ అధికారులను ఆమె తీవ్రంగా ప్రశ్నించారు. ఫైల్స్, దరఖాస్తులు, రికార్డులు పరిశీలించిన అనంతరం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### ఇంటి నెంబర్ రద్దు ఆదేశం

ఈ ఘటనపై స్పందించిన మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ, "జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ గారు ఆదేశించిన మేరకు చెరుకూరి నాగార్జున్‌కి కేటాయించిన ఇంటి నెంబర్‌ను వెంటనే రద్దు చేశాం. ఈ అంశంపై అంతర్గత విచారణ కొనసాగుతోంది" అని తెలిపారు. మున్సిపల్ వ్యవస్థలో నిర్లక్ష్యం చోటు చేసుకున్న అంశంపై జిల్లా స్థాయిలో సమీక్ష జరుగుతుందని కూడా వెల్లడించారు.

### అదనపు కలెక్టర్‌కి ఎంఇఓ ఆహ్వానం

ఈ తనిఖీ అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ పి.శ్రీజను మధిర మండల విద్యాశాఖ అధికారి వై.ప్రభాకర్ ఆహ్వానించారు. మధిర తేళ్ళ వసంతయ్య మెమోరియల్ పాఠశాలలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి అండర్-14, 17 బాలురు, బాలికల వాలీబాల్ పోటీల ప్రారంభోత్సవానికి ఆమెను ఆహ్వానించారు.

# గురుకులాన్ని ఆదర్శ వంతంగా తయారు చేస్తాం..

**ఖమ్మం, మహా:** దానవాయి గూడెం గురుకులాన్ని ఆదర్శ వంతంగా తయారు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మంత్రి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి దానవాయిగూడెంలో టి.జి.ఎస్.డబ్ల్యు.ఆర్. పాఠశాల, జూనియర్ కళాశాల (బాలికలు) భవన మరమ్మతు పనులకు బుధవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి శంకుస్థాపన





చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం మున్నేరు నదికి వచ్చిన భారీ వరదల కారణంగా ఈ పాఠశాలలోని విద్యార్థులు బిక్కు బిక్కు మంటూ గడిపారని, అప్పుడు పిల్లలకు ఇచ్చిన మాట మేరకు 3 కోట్ల 80 లక్షల రూపాయలను కేటాయించడం జరిగిందని అన్నారు.

# ఆందోళనలో రైతన్న

- సందిగ్ధంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు?
- పాత కేంద్రం వద్ద వరిధాన్యం రాశులు ఎమ్మెల్యే హామీ పై అమలు జరిగేనా?
- రైతులకు కూపన్లు జారీ చేస్తాం: మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు

**పినపాక, మహా:** రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను పాత వరి ధాన్యం కేంద్రంలో ఆరబోసి రైతులు ఆందోళన చెందుతున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు సందిగ్ధంలో ఉండడంతో రైతులను భయాందోళనకు గురిచేస్తుంది. పినపాక మండల కేంద్రం పినపాక లో నేటికీ ఏర్పాటు చేయని వరి ధాన్యం సబ్ కొనుగోలు సెంటర్ పై మహా పత్రిక కథనం... పినపాక రైతులు పండించిన ధాన్యం పినపాకకు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గోపాలరావుపేట వరి ధాన్యం కొనుగోలు కేంద్రానికి ట్రాక్టర్లలో తరలించే వారు. ఇది కష్టం తో పాటు రైతుకు ఖర్చుతో కూడుకున్నది కావడంతో .. రైతుల కష్టాలు తెలుసుకున్న అధికారులు గత సంవత్సరం పినపాకలో ధాన్యం కొనుగోలు సబ్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. ఇది గతం. ప్రస్తుత సంవత్సరం ఖరీఫ్ సీజన్ ముగింపు దశలోకి రాగా రైతులు వరి పంటను వేయడం ప్రారంభించారు. ఈనెల మొదట్లో మొంథా తుఫాన్ కారణంగా జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు కురిశాయి. పంట చేతికొచ్చే సమయంలో వర్షాలు పడడంతో వరి చేలు నీటిలో మునిగిపోయే పరిస్థితి ఏర్పడింది. దీనివల్ల కొంత వరకు ధాన్యం తడవడం, రంగు మారడం వంటి పరిస్థితుల్లో రైతులు ఆందోళనలో ఉన్నారు. నిర్దేశించిన గడువులోగా ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో దిగులు చెందుతున్న రైతులు ప్రయివేటు వ్యాపారులకుపచ్చి అమ్ముకున్నారు. మిగిలిన రైతులకు వాతావరణం అనుకూలంగా మారడంతో గతంలో ఏర్పాటు చేసిన సబ్ సెంటర్ కి వరి ధాన్యాన్ని ట్రాక్టర్లలో తరలించి ఆరపోశారు. కొనుగోలు కేంద్రాల నిబంధనల మేర కు వరి ధాన్యాన్ని ఆరబోసి కుప్పలుగా నిల్వ చేసి బరకాలు కప్పి ఉంచారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు విషయమై అధికారుల నుంచి స్పష్టమైన హామీ లభించకపోవడంతో రైతన్నల్లో ఆందోళన నెలకొంది. ఇదే విషయమై పినపాక,మారేడు గూడెం కు చెందిన రైతులు ప్యాక్స్ సిఇఓ ను అడుగగా జిల్లా అధికారులు పంపించిన జాబితాలో పినపాక సబ్ సెంటర్ పేరు లేదని తెలిపినట్లు బాధిత రైతులు తెలిపారు.





### రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదు

పినపాకలో ధాన్యం కొనుగోలు ఏర్పాటు విషయమై మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు మహా పత్రిక విలేకరి వివరణ కోరగా రైతులు ఎవరు అధైర్య పడాల్సిన పని లేదన్నారు. శుక్రవారం నుంచి రైతులకు కూపన్లు అందజేస్తామని తెలిపారు.

మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు

### కొనుగోలు కేంద్రం ప్రారంభించాలి:రైతు కోరేం ఆదినారాయణ

గతంలో పినపాక లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం సబ్ సెంటర్ ను తక్షణమే ప్రారంభించాలని మారేడు గూడెం కి చెందిన ఆదివాసి రైతు కోరేం రామారావు ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

### మా గ్రామస్తులకు ఉపాధి లభిస్తుంది:మారేడు గూడెం గ్రామస్థులు

తమ గ్రామ సమీపంగా కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తే దూర ప్రాంతాలకు వెళ్లకుండా తమ గ్రామం దగ్గరలోనే కనీసం 30 రోజులపాటు గ్రామస్తులందరికీ ఉపాధి లభిస్తుందని మహా పత్రిక కి తెలిపారు.




# సరస్వతి పుత్రులకు భరోసా

- రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం.. సివిల్స్ ఇంటర్వ్యూలకు ఎంపికైన 43 మంది
- తెలంగాణ నుండి ఎక్కువమంది అభ్యర్థులు సివిల్స్ కి ఎంపిక కావాలన్న రాష్ట్ర ప్రభుత్వం
- సామాజిక బాధ్యత నిధుల నుండి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక ప్రోత్సాహకం అందించిన సింగరేణి

**భద్రాద్రి బ్యూరో, మహా:** తెలంగాణ ప్రాంతం నుంచి ఎక్కువ మంది సివిల్స్ పరీక్షలలో పాసై రాష్ట్రానికి పేరు తేవాలని తద్వారా తర్వాతి కాలంలో రాష్ట్ర అభివృద్ధికి అండగా నిలవాలని భావిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం రెండో ఏడాది మంచి ఫలితాలను సాధించింది. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం ప్రోత్సాహాన్ని అందుకున్న మొత్తం 202 మందిలో 43 మంది మెయిన్స్ పాసై ఫైనల్ ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారు. ఈ పథకంలో భాగంగా ప్రిలిమ్స్ లో పాసైన 202 మంది సివిల్స్ అభ్యర్థులకు మెయిన్స్ లో పాల్గొనడానికి ప్రోత్సాహకంగా సింగరేణి యాజమాన్యం సిఎస్ఆర్ నిధుల నుండి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున రాష్ట్ర ప్రభుత్వం నగదు ప్రోత్సాహకాన్ని అందించింది. ఈ ప్రోత్సాహకంతో సివిల్ అభ్యర్థులు ఆర్థికపరమైన అంశాల గురించి ఆలోచించకుండా మెయిన్స్ పరీక్ష పైనే ధ్యాస ఉంచి దానిని రాసినందువల్ల 43 మంది మెయిన్స్ పాసై ఫైనల్ ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారు. దీనిపై సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎండీ ఎన్.బలరామ్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ప్రాంతం నుండి ఎక్కువ మంది అభ్యర్థులు సివిల్స్ లో విజేతలుగా నిలవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకానికి సింగరేణి సంస్థ తన సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా ఆర్థిక సహకారం అందించిందని, ఒకేసారిగా 43 మంది ఫైనల్ ఇంటర్వ్యూకి ఎంపిక కావడం ఎంతో సంతోషకరంగా ఉందని ఛైర్మన్ పేర్కొన్నారు. దీనిలో కూడా వారంతా విజయం సాధించి అగ్రస్థానంలో నిలవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. అంతకుముందు సంవత్సరం తాము 140 మంది ప్రిలిమ్స్ పాస్ అయిన అభ్యర్థులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున ప్రోత్సాహాన్ని అందించామని అయితే వారిలో 20 మంది ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారని వారికి మరో లక్ష చొప్పున ప్రోత్సహాన్నీ అందజేయగా వారిలో ఏడుగురు విజేతలుగా నిలిచారని తెలియజేశారు. ఈసారి ఎంపికైన 43 మందిలో రంగారెడ్డి జిల్లా నుంచి 12 మంది, వరంగల్ 4, మేడ్చల్ మల్కాజిగిరి 4, హైదరాబాద్ 3, నల్గొండ 3, మెదక్ 2, జగిత్యాల 2, అదిలాబాద్ 2 ఇతర జిల్లాల నుంచి ఒక్కొక్కరు ఎంపికయ్యారు.

## ఉపముఖ్యమంత్రి శుభాకాంక్షలు

తెలంగాణ రాష్ట్రం నుండి ఎక్కువ సంఖ్యలో సివిల్స్ కు ఎంపిక అవ్వాలన్న ఉద్దేశంతో తాము చేపట్టిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం విజయవంతమైందని భావిస్తున్నామని, పేద, వెనుకబడిన వర్గాలకు చెందిన 43 మంది విద్యార్థుల కు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక ప్రోత్సాహం అందించింది. దీని వల్ల వారంతా కేవలం చదువుపైనే ధ్యాస ఉంచి మెయిన్స్ కు ఎంపికయ్యారని, ఫైనల్స్ లో కూడా విజేతలై రాష్ట్రానికి మంచి పేరు తేవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తమ సందేశాలలో పేర్కొన్నట్లుగా ఛైర్మన్ వివరించారు. త్వరలో ఇంటర్వ్యూలకు ఎంపికైన వారికి మరో లక్ష ప్రోత్సాహాన్నీ అందిస్తామన్నారు. మాక్ ఇంటర్వ్యూలు ఏర్పాటు చేస్తామని ఛైర్మన్ బలరాం పేర్కొన్నారు.

